జాతీయస్థాయి అథ్లెటిక్స్‌లో జిల్లాకు పతకాలు

మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులు

జూలపల్లి, ఫిబ్రవరి 13 : హైదరాబాద్‌లో ఈ నెల 8 నుంచి 11 దాకా నిర్వహించిన జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. వివిధ విభాగాల్లో ఐదుగురు క్రీడాకారులు ప్రతిభ చూపి జిల్లాకు పతకాలు తెచ్చారు. 5 కి.మీ రేస్ వాక్‌లో ఎలగందుల మధుసూదన్ బంగారు పతకం, వంగళ వెంకటేశ్వర్లు వెండి, డిస్కస్ త్రోల మూట విశ్వనాథం రజతం, 4 వందల మీటర్ల రిలే రన్నింగ్‌లో కళ్లెం మహేందర్ రెడ్డి, మధుసూదన్, గీరబోయిన కొమురయ్య వేర్వేరు విభాగాల్లో వెండి పతకాలు సొంతం చేసుకున్నారు. తెలంగాణ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మారెడ్డి, ప్రభుకుమార్, జిల్లా అధ్యక్షుడు గజవెల్లి పురుషోత్తం క్రీడాకారులను అభినందించారు. వీరిని రాబోయే అంతర్జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు ఆల్ ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సంస్థ సభ్యులు ప్రకటించారు.

ప్రమాదవశాత్తూ ఇల్లు దగ్ధం

సుల్తానాబాద్ రూరల్, ఫిబ్రవరి13: కొదురుపాకలో కందుకూరి సుభాష్-రమ దంపతుల రేకుల ఇల్లు ప్రమాదవశాత్తు కాలిపోయింది. బాధితులు తెలిపిన వివరాలిలా ఉనాయి. రోజు వారిగానే మంగళవారం సుభాష్ తన పని నిమిత్తం వేరే గ్రామానికి వెళ్లాడు. భార్య రమ పత్తి చేనుకు కూలీగా వెళ్లగా కొడుకు, కూతురు బడికి వెళ్లారు. ఒక్కసారిగా ఇంట్లో నుంచి పొగలు రావడంతో ఇరుగుపొరుగు వెళ్లే సరికి మంటలు చెలరేగాయి. చల్లార్చేందుకు ప్రయత్నించారు. అప్పటికే ఇంట్లోని బట్టలు, బియ్యం, టీవీ, బీరువా, ఫ్రిజ్, బెడ్స్, మహిళా సంఘంలో తీసు కున్న రూ.20 వేలు, కాలిపోయాయి. రెండు తులాల బంగారు భరణాలు కని పించడం లేదు. షార్ట్ సర్క్యూట్ అయి ఉంటుందని బాధితులు పేర్కొన్నారు. సంఘటన స్థలాన్ని రెవెన్యూ అధికారులు పరిశీలించారు. దాదాపుగా రూ.3లక్షల నష్టం వాటిల్లిందని, బాధిత కుటుంబాన్ని అదుకోవాలని మాజీ ఉపసర్పంచ్ రాజాగౌడ్ కోరారు.

భక్తుల విరాళాలతో ఆలయ నిర్మాణం

ధర్మారం,ఫిబ్రవరి13: దొంగతుర్తిలో భక్తుల విరాళాలతో శ్రీలక్ష్మీ గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. సుమారు రూ.80 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టారు. ఈ నెల 15 నుంచి 19 వరకు మూల విరాట్, ఇతర దేవతా మూర్తుల విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సముద్రాల అశోక్‌రావు తెలిపారు.యాజ్ఞికుడు గోవర్ధనగిరి జగన్నాళీచారి అధ్వర్యంలో మరో ఇరవై రెండు మంది అర్చకులు క్రతువులు నిర్వహించనున్నారు. గ్రామ శివారులో సుమారు అర ఎకరం విస్తీర్ణం లో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరాలయాన్ని 150 ఏళ్ల క్రితం నిర్మించారు. ఏటా భక్తుల సంఖ్య పెరుగుతున్నది. ఆలయం శిథిలావస్థకు చేరడంతో గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాత గుడిని తొలగించాలని తీర్మానించారు. గత ఏడాది ఏప్రిల్ 30న దానిని తొలగించారు. పాత గుడిని తొలగించక ముందే వెనుక ఉన్న ఖాళీ స్థలంలో నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆలయన నిర్మాణానికి భక్తులు విరాళాల రూపేణా రూ. 80 లక్షలు సమకూర్చారు.

శ్రీలక్ష్మీ గోదా సమేత వేంకటేశ్వర స్వామి ఆలయం

టీటీడీ నుంచి మూల విరాట్ విగ్రహాలు

ఆలయంలో ప్రతిష్ఠించడానికి టీడీడీ నుంచి మూల విరాట్, ఉత్సవ విగ్రహాలను తీసుకువచ్చారు. 15 నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభమై 19న ముగియనున్నాయి. ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ బాధ్యులు కోరారు.

బదిలీపై వెళ్తున్న అధికారులకు సన్మానం

బదిలీపై వెళ్తున్న అధికారులను సన్మానిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్, ఉద్యోగులు

పెద్దపల్లి, ఫిబ్రవరి13: పల్లెల సమగ్రాభివృద్ధి దిశగా గ్రామీణ శాఖలకు అధిపతులుగా అధికారులు అత్యుత్తమ సేవలు అందించారని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ కొనియాడారు. బదిలీపై వెళ్తున్న డీఆర్డీవో శ్రీధర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, డీపీవో చంద్రమౌళి, అదనపు డీఆర్డీవో సునీతకు కలెక్టరేట్‌లో జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం ఏర్పాటు చేశారు. అదనపు కలెక్టర్లు జే అరుణశ్రీ, జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి కలెక్టర్ వారిని సన్మానించారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో సీహెచ్ మధు మోహన్, డీఏవో ఆదిరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్, జిల్లా ఉపాధి అధికారి వైతిరుపతి రావు, డీఈవో డీ మాధవి, సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT : MANTHANI
HM.OP.No. 38/2023
Between:
Donga Rambabu, S/o. Subba Rao, age 58 yrs, occ: employee, R/o. Rameshnagar, Godavarikhani. ...petitioner
V/S
Donga Vijayakumari, W/o. Rambabu, age 56 yrs, R/o. Sundilla of Mandal Ramagiri. ...Respondent
To,
Donga Vijayakumari, W/o. Rambabu, age 56 years, occ: household, R/o. Sundilla of Mandal Ramagiri. Dist: Peddapalli.
Whereas, the petitioner herein filed a petition for Divorce against you U/Sec.13 1(i a) of H.M.Act, 1955
That this case is posted for your appearance to 12/3/2024 at 10-30 A.M.
Therefore, you are hereby directed to appear before the said court at 10-30 A.M. on 12/3/2024 either in person or through your counsel duly instructed.
In the case of your absence this petition will be decided on merits.
// By the order of the court //
Dt: 12/2/2024
Sd/- A. RAMESH BABU, Advocate
H.No. 10-72/A, Mandata, MANTHANI.
Cell: 94406 53059.

చికెన్ వ్యర్థాలను విక్రయించరాదు

పెద్దపల్లి/పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి13: చికెన్ సెంటర్ నిర్వాహకులు మాంసం వ్యర్థాలను విక్రయించరాదని పెద్దపల్లి బల్దియా కమిషనర్ ఆకుల వెంకటేశ్ సూచించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎస్ఐ మల్లేశ్, ఇతర అధికారులతో కలిసి కమిషనర్ చికెన్ సెంటర్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విక్రేతలు నాణ్యమైన చికెన్ ప్రజలకు అందించాలని, చికెన్ సెంటర్లలో పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనవసరమైన వ్యర్థాలను ఇటుక బట్టీ కార్మికులు/,ఇతరులకు విక్రయించరాదని, ఒక వేళ విక్రయించినట్లయితే జరిమానా విధిస్తామని స్పష్టం చేవారుడుతుందని హెచ్చారించారు. చికెన్ అనవసర వ్యర్థాలను మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి అందించాలని సూచించారు. చికెన్ వ్యర్థాలను విక్రయిస్తే సదరు చికెన్ సెంటర్ యజమానులపై క్రిమినల్ కేసు, పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కే శివప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి, పులిపాక రాజు, బొంగోని అనిల్ పాల్గొన్నారు

ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

పెద్దపల్లి, ఫిబ్రవరి 13: జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల ఆరోగ్య పరిరక్షణ జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఉద్యోగుల హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు కలెక్టరేట్‌లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం హెల్త్ స్క్రీనింగ్ క్యాంపు ఏర్పాటు చేశారు. కలెక్టరేట్‌లో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు వైద్య పరీక్షలు చేయించి హెల్త్ ప్రొఫైల్ రూపొందించారు. పరీక్షల ద్వారా వచ్చిన ఫలితాల ప్రకారం ఉద్యోగులు పాటించాల్సిన డైట్ వివరాలు, చేయాల్సిన మెడిటేషన్, తీసుకోవాల్సిన మందులపై వైద్య నిపుణులు సలహాలు ఇచ్చారు.

కలెక్టర్‌కు కృతజ్ఞతలు.

తాము ఆరోగ్యంగా ఉండేలా, ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ ఏర్పాటు చేసినందుకు ఉద్యోగులు కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేక మెడికల్ హెల్త్ స్క్రీనింగ్ క్యాంపులో అడిషనల్ కలెక్టర్ జే అరుణశ్రీ తో పాటు, జిల్లా అధికారులు, ఉద్యోగులు పరీక్షలు చేయించుకున్నారు.

అదనపు కలెక్టర్‌కు పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

లోక కల్యాణార్థం..

సాష్టాంగ నమస్కారం చేసుకుంటూ వెళ్తున్న రాజ్‌గిరి మహారాజ్

సుల్తానాబాద్‌రూరల్,ఫిబ్రవరి13: కరోనా సమయంలో దేశాన్ని చల్లంగా చూడాలని వేడుకుంటూ రాజస్థాన్‌కు చెందిన రాజ్‌గిరి మహారాజ్ రామేశ్వరం యాత్ర చేపట్టాడు. కరోనా కష్టకా లంలో ప్రజలందరినీ కాపాడాలని ఆ దేవుడిని వేడుకున్నట్లు తెలిపారు. దీంతో రామేశ్వరం వరకు సాష్టాంగ ప్రణామాలు (నమస్కారం) చేస్తూ వెళ్లాలని మొక్కుకున్నట్లు తెలిపారు. గత ఏడాది ఏప్రిల్ 24న రాజస్థాన్ నుంచి నుంచి బయలు దేరినట్లు తెలిపారు. తమిళనాడు లోని రామేశ్వర ఆలయం వరకు సాష్టాంగ నమస్కారం చేసుకుంటూ వెళ్తున్నట్లు చెప్పారు. ఈ ప్రయాణం మరో ఎనిమిది నెలల్లో రామేశ్వరానికి చేరుకుంటుందని వివరించారు. అన్ని రాష్ట్రాల ప్రజలు తనను ఆదరిస్తున్నారని, వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సమ్మెకు దూరంగా ఉండండి

యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 13 : ఈ నెల 16న కార్మిక సంఘాలు తలపెట్టిన ఒక్కరోజు టోకెన్ సమ్మెకు సింగరేణి ఉద్యోగులు సమ్మెకు దూరంగా ఉండాలని ఏరియా జీఎం ఎల్‌వీ సూర్యనారాయణ ఒక ప్రకటనలో కోరారు. ఈ ఆర్థిక సంవత్సరం దగ్గర పడుతున్న క్రమంలో సమ్మెతో ఉత్పత్తికి అంతరాయమే కాకుండా ఒక్కరోజు వేతనాలు కోల్పోతారని పేర్కొన్నారు. ఈ సమ్మెలో డిమాండ్లు సంస్థకు సంబంధించినవి కావని, కేంద్ర ప్రభుత్వ పరిధిలో పరిష్కరించే సమస్యలని అన్నారు. కాబట్టి సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులు సమ్మెలో పాల్గొనకుండా యథావిధిగా విధులకు హాజరు కావాలని కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ధర్మారం,ఫిబ్రవరి13: నంది మేడారం జడ్పీ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని ఎంపల్లి జోషిత రాష్ట్రస్థాయి స్పెల్ విజార్డ్ ఆంగ్ల భాష పరీక్ష పోటీలకు ఎంపికైంది. పెద్దపల్లి మండలం అప్పన్నపేట లయన్స్ క్లబ్‌లో విద్యార్థులకు ఆంగ్లంలో స్పెల్ విజార్డ్ జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించారు. జోషిత జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. డీఈవో మాధవి, ఎల్జా జిల్లా కన్వీనర్ వంగ అశోక్, జిల్లా సెక్రెటరీ నాగరాజు, మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి నంది మేడారం హెచ్ఎం కే. వసంత,ఆంగ్ల ఉపాధ్యాయుడు బీ రాజ్ కుమార్ అందించారు.

జాతీయ రహదారి భూసేకరణపై సమావేశం

నిరసన తెలుపుతున్న ముత్తారం రైతులు

ముత్తారం, ఫిబ్రవరి 13: జాతీయ రహదారి 163జీ నిర్మాణం కోసం చేస్తున్న భూసేకరణలో భాగంగా మంగళవారం ముత్తారం, ఓడెడ్‌లో మంథని ఆర్డీవో వీ హనుమానాయక్ సమావేశం నిర్వహించారు. భూసేకరణకు సంబంధించి అవార్డు విచారణ నిర్వహించారు. ఇక్కడ తహసీల్దార్ పీ సుమన్ , మాజీ సర్పంచ్ సిరికొండ బక్కారావు, ఎంపీటీసీ పోతిపెద్ది కిషన్ రెడ్డి, ఆర్ ఐ భవానీ ప్రసాద్ , శ్రీధర్ , భూ నిర్వాసితులు, ప్రజలు పాలొన్నారు.

అధికారుల తీరుపై రైతుల నిరసన

ముత్తారం, ఫిబ్రవరి 13: భూములు కోల్పోతున్న మండల కేంద్రంలోని రైతులు నిరసనకు దిగారు. ముత్తారం శివారులో గల వ్యవసాయ భూముల రైతులతో స్థానిక జీపీ కార్యాలయంలో మధ్యాహ్నం ఒంటి గంటకు ఆర్డీవోసమావేశం నిర్వహిస్తారని తెలిపారు. అయితే అనుకున్న సమయం కంటే గంట ముందుగానే వచ్చి సమావేశాన్ని ఏర్పాటు చేసి అక్కడున్న ఇద్దరు ముగ్గురితోనే సమావేశం నిర్వహించారని రైతులు తెలిపారు. అసలు రైతులకు పరిహారంపై ఏమీ చెప్పడకుండా వెళ్లిపోతున్నారని అధికారులను నిలదీశారు. సర్వేలో జరిగిన తప్పులపై రైతుల నుంచి ఆర్డీవో అర్జీలు తీసుకొని వాటిని ఇంత వరకు పరిష్కరించలేదని మండిపడ్డారు. తమకు న్యాయంగా పరిహారం ఇచ్చేంత వరకు భూములు ఇచ్చే ప్రసక్తే లేదని ఖరాకండిగా చెప్పారు. ఇక్కడ రైతులు సుధాకర్ రెడ్డి, నూనేటి కృష్ణ, లింగయ్య, మధునయ్య, కమల, తాటిపాముల శంకరయ్య, శ్రీను, వీరారెడ్డి, రాజమల్లు, పింగిలి ప్రభార్ రెడ్డి, మందల శ్రీనివాస్ , మందల సుగుణ, పందుల రాజు తదితరులున్నారు.

రిటైర్డ్ జీఎంకు సన్మానం

యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 13: సింగరేణి రామగుండం రీజియన్ సేఫ్టీ జీఎంగా విరమణ పొందిన సందనాల సాంబయ్య దంపతులను విశ్వకర్మ శివాలయ కమిటీ సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఆలయంలో ముందుగా పూజారి శ్రీనివాసాచార్యులు అర్చనలు పలు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనను సన్మానించారు. ఆయన సింగరేణికి, ఆలయానికి ఎంతో కృషి చేశారని కమిటీ సభ్యులు కొనియాడారు. కార్యక్రమంలో నాగులమాల్యల రాజమౌళిచార్యులు, బీ. వెంకటస్వామి, రాజనర్సయ్యచారీ, ప్రకాష్‌చారీ, లక్ష్మీరాజంచారి, నగునూరి శంకరయ్యచారి, రవీంద్రాచారి, లక్ష్మీనారాయణచారీ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

ఫర్టిలైజర్‌సిటీ, ఫిబ్రవరి 13: మానవ హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి, తెలంగాణ మానవ హక్కుల కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ చంద్రయ్య అన్నారు. మంగళవారం గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మానవ హక్కుల పరిరక్షణ అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో ఏపీ రిటైర్డు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నారాయణతో కలిసి మాట్లాడారు. ప్రతి న్యాయవాది విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోని న్యాయాన్ని రక్షించాలన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేడ చక్రపాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్ దుర్వ, ఒకటవ ఆదనపు మున్సిప్ మేజిస్ట్రేట్ దుర్గం గణేశ్, ఎపీపీ నంది రవీందర్, కమిటీ సభ్యులు గోషిక ప్రకాశ్, ఎరుకల ప్రదీప్‌కుమార్, కుమార్ ముచ్చకుర్తి, బాస అనురాధ, అస్మా సుల్తానా, సీనియర్ న్యాయవాదులు పూర్మ శ్రీనివాస్, చందాల శైలజ, పీ శ్రీనివాస్, ఆరె మధు ఉన్నారు.

యువకుడి ఆత్మహత్య

సుల్తానాబాద్, ఫిబ్రవరి 13 : తల్లి మందలించడంతో మనస్థాపానికి గురై ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం సుల్తానాబాద్‌లో చోటు చేసుకుంది. ఎస్సై వినీత తెలిపిన వివరాలిలా ఉనాయి. పట్టణంలోని మార్కండేయ కాలనీకి చెందిన సెల్ల రమేశ్ (29)కు ఎనిమిదేళ్ల క్రితం ఓ యువతితో వివాహమైంది. వీరికి సంతానం కలుకగడం లేదు. రమేశ్ మద్యానికి బానిస కావడంతో పాటు జులాయిగా తిరుగుతున్నాడని మంగళవారం తల్లి సమ్మక్క మందలించింది. దీంతో మనస్తాపం చెందిన రమేశ్ ఇంటి పక్కనే ఉన్న రైల్వే ట్రాక్ వద్దకు వెళ్లాడు. మద్యం మత్తులో కరెంట్ స్తంభాల వద్ద తిరుగుతుండగా కరెంట్ వైర్లు తగిలి ప్రమాదానికి గురయ్యాడు. వెంటనే అతన్ని స్థానికులు గమనించి దవాఖానకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరిం చారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చెస్తున్నామని ఎస్సై తెలిపారు.

రమేశ్ (ఫైల్)

కాంగ్రెస్ రాస్తారోకో

ఓదెల, ఫిబ్రవరి 13: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వైఖరిని నిరసిస్తూ కొలనూర్‌లో కాంగ్రెస్ నాయకులు మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఢిల్లీలో ధర్నా చేయడానికి వెళ్లే రైతులను అడ్డుకొని అరెస్ట్ చేయడాన్ని ఖండించారు. కార్యక్రమంలో పెద్దపల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ముత్తారం, ఫిబ్రవరి 13: ముత్తారం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని వైస్ ఎంపీపీ సుదాటి రవీందర్ రావు, ఆర్ఐ శ్రీధర్ మంగళవారం పరిశీలించారు. మధ్యాహ్న భోజనంలో రెండు రోజుల నుంచి పురుగులు వస్తున్నాయని విద్యార్థుల కుటుంబ సభ్యులు భూసేకరణ సమావేశానికి ఆర్డీవోతోపాటు వైస్ ఎంపీపీ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆర్డీవో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించాలని ఆర్ఐ శ్రీధర్‌ను ఆదేశించారు. వైస్ ఎంపీపీతో కలిసి ఆర్ఐ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం ఎలాఉంది విద్యార్థులు, ఉపాధ్యాయులను అడిగి తెలు సుకున్నారు. పురుగులు వస్తున్నాయని తెలుపడంతో బియ్యాన్ని శుద్ధి చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఇక్కడ పంచాయతీ కార్యదర్శి సంతోష్ ఉన్నారు.

కలెక్టర్ అభినందన



విద్యార్థినిని అభినందిస్తున్న కలెక్టర్

జూలపల్లి, ఫిబ్రవరి 13 : జూలపల్లిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఉప్పుల చారుభాషిని 'తెలంగాణ సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం' అధ్యర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి సోషల్ స్టడీస్ పోటీల్లో తృతీయస్థానంలో నిలిచింది. ఈ నెల 10న రంగారెడ్డి జిల్లాలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరస్వతి, సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌ను మర్వాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో పెద్దపల్లిలో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ చారుభాసినికి పుష్పగుచ్చం, జ్ఞాపిక, ప్రశాంసా పత్రం అందజేసి అభినందించారు.

అయోధ్యకు తరలిన భక్తులు

జ్యోతినగర్(రామగుండం),ఫిబ్రవరి 13: అయోధ్య బాలరాముడి దర్శించుకునేందుకు భక్తులకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక రైలులో సోమవారం రాత్రి రామగుండం రైల్వేస్టేషన్ నుంచి దాదాపు వెయ్యిమంది వరకు భక్తులు తరలివెళ్లారు. రామగుండం రైల్వేస్టేషన్‌లో ప్రత్యేక రైలును బీజేపీ నాయకులు దుగ్యాల ప్రదీప్‌రావు, చందుపట్ల సునీల్, కందుల సంధ్యారాణి జెండా ఊపి రైలును ప్రారంభించగా భక్తులు అయోధ్య బయలుదేరారు.

పన్నుల వసూళ్లకు స్పెషల్ డ్రైవ్

కోల్‌సిటీ, ఫిబ్రవరి 13: వంద శాతం పన్ను బకాయిల వసూళ్లపై నగర పాలక సంస్థ దృష్టి సారించింది. నగర ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి ఇంటి పన్ను, నల్లా బిల్లులు, లైసెన్సు ఫీజులు సకాలంలో చెల్లించి సహకరించాలని కమిషనర్ సీహెచ్ నాగేశ్వర్ కోరారు. మరో కొద్ది రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో పన్ను వసూళ్లలో పురోగతి సాధించడానికి స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు తెలిపారు. పన్నులు చెల్లించడానికి గడువు తేదీ దాటిపోయిన నేపథ్యంలో జరిమానాతో సహ వసూలు చేస్తున్నట్లు తెలిపారు. మొండి బకాయిదారుల ఆస్తులు జప్తు చేయడంతోపాటు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగర పాలక సంస్థకు చాలా కాలంగా బకాయి ఉన్న వివిధ వ్యాపార సంస్థలు, కార్యాలయాలు పన్నులు చెల్లించాలని నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

ట్రినిటీ అధ్యాపకుడికి డాక్టరేట్

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 13 : పెద్దపల్లిలోని ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాల ఈసీ విభాగం అధ్యాపకుడు ఊట్ల శ్రీధర్ డాక్టరేట్ పట్టా పొందాడు. ఆయన ఐదేళ్లుగా శాటిలైట్ ఇమేజ్ రంగంపై పరిశోధన చేస్తున్నాడు. శాటిలైట్ ఇమేజ్ ప్రాసెసింగ్ ప్రభావం వాతావరణంపై సాధ్యాసాధ్యాలు, విధానాలు, మెళకువలు తెలుసుకోవడానికి దోహదపడుతుందనే అంశంపై జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనా పత్రాలు సమర్పించారు. మంగళవారం జరిగిన కాన్వొకేషన్‌లో పశ్చిమ బెంగాల్ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్, రాజస్థాన్ జేజేటీయూ చాన్స్‌లర్, వైస్ చాన్స్‌లర్లు శ్రీధర్‌కు డాక్టరేట్ పట్టా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు దాసరి మనోహర్‌రెడ్డి, చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేశ్ శ్రీధర్‌ను అభినందించారు.

కొనసాగుతున్న ప్రతిష్ఠాపనోత్సవాలు

ధర్మారం,ఫిబ్రవరి13: నర్సింహుపల్లిలోని కోదండ రామాలయం, శివాలయంలో ప్రతిష్ఠాపనోత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం పలు పూజలు నిర్వహించారు. సామూహిక హన్‌మాన్ చాలీసా పారాయణం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కుమ్మరికుంట మల్లయ్య,సభ్యులు పాల్గొన్నారు.

సమ్మక్క జాతర ఏర్పాట్ల పరిశీలన

గోదావరిఖని, ఫిబ్రవరి 13ః గోదావరి నది పరివాహక ప్రాంతంలో జరిగే సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను సింగరేణి ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం జాతర ప్రాంగణంలో భక్తులకు తాగునీటి వసతి, అమ్మవార్ల దర్శనానికి వెళ్లే భక్తులకు ప్రత్యేక బారీకేడ్లు, విద్యుత్, స్నానఘట్టాలు, పరిసర ఆలయ ప్రాంగణంలో లైటింగ్ తదితర ఏర్పాట్ల కోసం అధికారులతో పర్యవేక్షించారు. గోదావరిలో నీరు నిండుగా ఉండడంతో జాతర సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఏజీఎం సివిల్ నాగేశ్వరరావు, డీజీఎం మదన్‌మోహన్, వసంత్‌కుమార్, వీరారెడ్డి తదితరులున్నారు

కరాటే పోటీల్లో ప్రతిభ

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి13: కరీం నగర్‌లోని ఆల్ఫోర్స్ ఈ-టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో ఈనెల11న నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో స్థానిక కేజీబీవీ విద్యార్థినులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. 35 మంది విద్యార్థినులు పాల్గొని పలు పతకాలు సాధించారు. మంగళవారం పాఠశాలలో విద్యార్థులను అభినందించారు. ఎస్వో శ్రీదేవి, కరాటే మాస్టర్ ఆషాడపు సారయ్య, రానవేన శ్రీనివాస్ ఉన్నారు.

కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేత

రామగిరి, ఫిబ్రవరి 13: సింగరేణిలో విధులు నిర్వహిస్తూ వివిధ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన, మృతి చెందిన ఉద్యోగుల డిపెండెంట్లకు కారుణ్య నియామకాల ఉత్తర్వులను ఇటీవల జారీ చేశారు. 178 మంది అభ్యర్థులకు స్థానిక ఎంవీటీసీలో శిక్షణ కోసం మంగళవారం ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఏపీఏ జీఎం కే వెంకటేశ్వర్లు మాట్లాడారు. సింగరేణిలో ఉద్యోగం రావడం అదృష్టమని, సంస్థ ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉద్యోగంలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం బైద్య, పీఎం రవీందర్ రెడ్డి, వీటీసీ మేనేజర్ మల్లన్న, డీవైఎస్ఈ శ్రీనివాస్ ఉన్నారు.

మార్కెట్ కమిటీల పాలకవర్గాల రద్దు

మంథని/కమాన్‌పూర్, ఫిబ్రవరి 13: మంథని, కమాన్‌పూర్ ఏఎంసీ కమిటీలను రద్దు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయా ఏఎంసీల చైర్మన్లు ఎక్కటి అనంతరెడ్డి, దాసరి రాజలింగు, వైస్ చైర్మన్లు పుట్టపాక శ్రీనివాస్‌యాదవ్, గుర్రం లక్ష్మీమల్లు, డైరెక్టర్లు పెండ్లి నారాయణ, ఒడ్నాల రాజు, అశోక్, చంద్రమౌళి, ఓదెలు, మ హేందర్, సంపత్, వేణు, రమేశ్, స్వప్న, సత్తయ్య, లింగారెడ్డి, లంబు ప్రభాకర్‌రెడ్డి, గొబ్బూరి వంశీ, ఎండీ. మొక్తార్‌ఆహ్మద్, బోయిని రాజయ్య, వెల్పుల గట్టయ్య, దేవరనేని రాజేశ్వర్‌రావు, జంజర్ల లింగయ్య, ఉడుదల లింగయ్య, ఎడ్ల సమ్మయ్య, ఆ